# 13

# ఆత్మ వరములను గూర్చిన వాస్తవములు అవసరమైయున్న సంఘము

## (1 కొరింథీయులకు 12:1-13:13)

ఆత్మ వరముల గూర్చిన పౌలు చర్చ 1 కొరింథీయులకు 12వ అధ్యాయంతో ప్రారంభమై 14వ అధ్యాయం చివరి వరకు కొనసాగుచున్నది. "మరియు సహోదరులారా, అత్మసంబంధమైన వరములను గూర్చి, మీకు తెలియకుండుట నాకిష్టము లేదు" అని చెప్పుచూ, ఈ అంశమును అపొస్తలుడు పరిచయము చేయుచున్నాడు (12:1).[1] ఆతరువాత ఈ ఆత్మవరముల గూర్చి మరింత వివరంగా మాట్లాడాడు.

ఈ వాక్యభాగములో పౌలు ఒక పట్టికగా రచించిన ఆత్మవరములు మొదటి శతాబ్దమునాటి సంఘములో ఒక భాగమై యుండి అద్భుతకరమైన వరములై యుండెను కానీ ఈనాటి సంఘములో అలా లేదు. అట్లయినను, ఈ అధ్యాయములలో నుండి మనము నేర్చుకొనగలము. ప్రత్యేకముగా, 12 మరియు 13 అధ్యాయములు ఆత్మ వరముల గూర్చి పెక్కు ప్రాముఖ్యమైన వాస్తవములను నివేదించును.

### పరిశుద్ధాత్మ వారి ఆత్మ వరములకు మూలాధారమై యుండెను

క్రైస్తవులందరు కూడ పరిశుద్ధాత్మను కలిగియున్నారని ఉద్ఘాటించుచు పౌలు ఈ చర్చను మొదలుపెట్టాడు:

> మీరు అన్యజనులై యున్నప్పుడు మూగ విగ్రహములను ఆరాధించుటకు ఎటుపడిన అటు నడిపింపబడితిరని మీకు తెలియును. ఇందుచేత దేవుని **ఆత్మ**వలన మాటలాడు వాడెవడును యేసు శాపగ్రస్తుడని చెప్పడనియు, పరిశుద్ధాత్మవలన తప్ప ఎవడును యేసు ప్రభువని చెప్పలేడనియు నేను మీకు తెలియజేయుచున్నాను (12:2, 3).

విశ్వాసులకును అవిశ్వాసులకును గల వ్యత్యాసమును చూపించుచున్నదేమిటి? యేసు, ప్రభువని క్రైస్తవులు ఒప్పుకొందురు (రోమీయులకు 10:9); ఇతరులు ఒప్పుకొనరు. ఇటువంటి ఒప్పుకోలును క్రైస్తవులు పరిశుద్ధాత్మ సహాయముంటేనే తప్ప చేయలేరు (3 వచనం). కాబట్టి, క్రైస్తవులు పరిశుద్ధాత్మను కలిగియున్నారని స్పష్టమగుచున్నది.

సహజంగానే, పరిశుద్ధాత్మ ఒక క్రైస్తవుని నోటిని తన అధీనములోనికి తీసికొని అతడు/ఆమె, "యేసు ప్రభువు" అని అతని/ఆమె యొక్క చిత్తమునకు వ్యతిరేకముగా చెప్పునట్లు బలవంతము చేయడు. అలాకాకుండా, పరిశుద్ధాత్మ యొక్క ప్రభావము ద్వారా (పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడిన వాక్యము ప్రబోధింపబడుట ద్వారా), ఎవరైనను యేసు ప్రభువని ఎరిగి, ఆ తరువాత వారు ఆయనయందలి విశ్వాసమును ఒప్పుకొందురు.

మనము క్రీస్తును ప్రభువని ఒప్పుకొనుచున్నాము గనుక, మనము పరిశుద్ధాత్మను

కలిగియున్నామనునది పౌలు సూచించుచుండిన విషయమై యుండినది. వాస్తవమునకు, క్రైస్తవులందరును పరిశుద్ధాత్మను కలిగియున్నారని క్రొత్త నిబంధన బోధించుచున్నది (అపొస్తలుల కార్యములు 2:38; 5:32; 1 కొరింథీయులకు 12:13; గలతీయులకు 4:6 చూడుము).

క్రైస్తవులందరు పరిశుద్ధాత్మను కలిగియున్నారని ధ్రువపర్చిన తరువాత, కొరింథీయులు కలిగియుండిన ఆత్మ వరములు పరిశుద్ధాత్మ వలన పొందుకొనబడినవని పౌలు 1 కొరింథీయులకు 12:4-11లో నొక్కివక్కాణించాడు. కొరింథీయులు కలిగియుండిన ఆత్మ వరములను పరిశుద్ధాత్మయే వారికి అనుగ్రహించాడని పౌలు చెప్పినప్పటికిని (12:7-11), ఈ వరములకు మూలాధారము "ప్రభువు" - అనగా యేసు క్రీస్తు అని మరో మాటలో చెప్పుకొనవచ్చును - మరియు "దేవుడు" కూడా అయియున్నారని పేర్కొన్నాడు (12:5, 6).

పౌలు అద్భుతకరమైన వరముల గూర్చి చర్చించుచుండినప్పుడు, ఆయన చెప్పుచుండినది మనము కలిగియున్న "వరములు," లేక తలాంతుల గూర్చి కూడ నిజమై యున్నది. ఇవన్నియును దేవుని వలననే అనుగ్రహింపబడును అవి మన సామర్థ్యములు మనము సంపాదించుకొన్నవి కాదు గాని అవి దేవుని వలననే కలుగునని గుర్తించుట వలన మనము మూడు కోణాల్లో ప్రభావితులమగుదుము: (ఎ) మనము గర్వించకుండునట్లు కాపాడబడుదుము, (బి) స్వార్థపరత్వము నుండి సంరక్షింపబడుదుము, మరియు (సి) మనము చేయవలసిన వాటిని చేయగలుగు సామర్థ్యము నిచ్చు దేవునికి కృతజ్ఞతగలవారమై యుండునట్లు చేయబడుదుము.

## పరిశుద్ధాత్మ వెవ్వేరు వరములను సమకూర్చును

ఆత్మ వరములకు సంబంధించిన తొలి జాబితా 1 కొరింథీయులకు 12:8-10లో కలదు: బుద్ధి వాక్యము, జ్ఞాన వాక్యము, విశ్వాసము, స్వస్థపరచువరము, అద్భుతకార్యములుచేయు శక్తి, ప్రవచన వరము, అత్మల వివేచన, నానావిధ భాషలు, భాషల అర్థముచెప్పు శక్తి. మరొక జాబితా 12:27-31లో కలదు.

ఇదే విధంగా, నేటి సంఘ సభ్యులకు దేవుడు వెవ్వేరు తలాంతులను అనుగ్రహించాడు. దేవుని పిల్లలు ఆయన రాజ్యములో ఉపయోగించగల అనేక సామర్థ్యములను గుర్తించుటకు విఫలులగుట సమస్యలలో ఒక అతి పెద్ద సమస్యయై యున్నది. ఒక బోధకుడుగా నచ్చజెప్పుట యను వరమును, ఒక సంఘపెద్దగా నాయకత్వ వరమును ఉపయోగించవచ్చును. ఏదిఏమైనా, దేవుని రాజ్యములో ఇతర వరములు సహితము - నీటి సరఫరా, గొట్టములను బిగించుట, విద్యుద్దీకరణము. వంటపని, కుట్టు పని, ఇతరుల బాధలను వింటూ వారిని ప్రోత్సాహించుట మొదలైనవి ఉపయోగింపబడవచ్చును. మనము కలిగియున్న వరములన్నియును ఆయన సేవలో ఆయన మహిమార్థమై ఉపయోగింపబడునట్లు దేవుడు అనుగ్రహించినవే.

## వరములు క్రీస్తు శరీరము యొక్క సార్వజనిక శ్రేయస్సు నిమిత్తము అనుగ్రహింపబడినవి

"అయినను అందరి ప్రయోజనము కొరకు ప్రతి వానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది" అని పౌలు చెప్పుచున్నాడు (12:7). సంఘము దీవింపబడవలెనని

దేవుడు తలాంతులను అనుగ్రహిస్తాడు. మనము కలిగియున్న సామర్థ్యములు కేవలము మన స్వప్రయోజనము కొరకే ఉపయోగింపబడుటకు ఉద్దేశింపబడలేదు, కానీ "సార్వజనిక శ్రేయస్సు" కొరకు ఉపయోగింపబడవలెను.

ఈనాడు మన తలాంతులు "సార్వజనిక శ్రేయస్సు"ను ఎలా వృద్ధిచేస్తాయి? భౌతిక శరీరములోని అవయవములు దాని సామాన్య ఆరోగ్యమును వృద్ధి చేయు విధముగానే మన తలాంతులు సార్వజనిక శ్రేయస్సును వృద్ధిచేస్తాయి. పౌలు ఇలా వ్రాయుచున్నాడు,

> ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరము యొక్క అవయవములన్నియు అనేకములైయున్నను, ఒక్కశరీరమై యున్నవో, అలాగే క్రీస్తు ఉన్నాడు. ఏలాగనగా, యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి[2] ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసినవారమైతిమి[3] (12:12, 13).

మానవ శరీరము ఒక్కటే – కానీ అది అనేక అవయవములను దేని నిర్దిష్టమైన పని అది చేయుచున్న అనేక అవయవములను కలిగియున్నది. ఇదే విధంగా క్రీస్తు శరీరము సహితము ఒక్కటే కానీ అది అనేక సభ్యులను. ఎవరు చేయాల్సిన నిర్దిష్టమైన పని వారు చేయుచున్న అనేక సభ్యులను కలిగియున్నది. మనము క్రీస్తు శరీములో ఏవిధముగా అవసరమైయుందుమో నిశ్చయముగా ఎరిగినవారమై యుండవలెను. భౌతిక శరీరములో ఏదైన ఒక అవయవము లేనప్పుడు (ఉదాహరణ ఒక చెయ్యి గాని కాలు గాని లేనప్పుడు) అది సరియైన విధంగా పనిచేయుటకు కష్టపడినట్లయితే, క్రీస్తు శరీరములోని ఒక సభ్యుడు దేవుడనుగ్రహించిన తన సామర్థ్యమును ఉపయోగించనప్పుడు అది క్షేమంగా ఎలా వర్థిల్లగలదు?

### ప్రతి వరము ప్రాముఖ్యమైనది, ఉపయోగకరమైనది, మరియు అవసరమైనది

శరీరము గూర్చిన నిదర్శనాత్మక ఉదాహరణ 12:14–24లో విస్తృతముగా వివరింపబడినది. 15 మొదలుకొని 19 వరకు గల వచనములలో, వారికున్న వరములు అవి ఎందుకు పనికిరావని కొరింథీయులు ఎంచకూడదని పౌలు బోధించుచున్నాడు. స్పష్టంగా, "సహోదరుడు యోహానుకున్న వరము నాకు లేదు, గనుక నేను నిష్ప్రయోజకుడనే. నాకు విలువే లేదని అందరు అనుకొనుచున్నారు. కాబట్టి నేను నా తలాంతును ఉపయోగించను" అని కొందరు చెప్పుచుండిరి. ఇందుకు పౌలు, "ప్రతి ఒక్కరు ప్రతి ఒక్క వరమును కలిగియుండలేరు" అని సమాధానమిచ్చాడని అర్థమగుచున్నది.

ఆ తరువాత, 20 నుండి 24 వరకు గల వచనములలో, ఇతరులెవరి వరమైనను ఎందుకూ పనికిరాదని ఎంచకూడదని పౌలు సహోదరులను మందలించుచున్నాడు. కొరింథీలోని కొందరు సహోదరులు వారిలో మాత్రమే ఉత్తమోత్తమమైన వరములున్నవని అనుకొనుచుండి రనియు అందునుబట్టి ఇతరులకున్న వరములు వారికున్న వరముల కంటె అల్పమైనవని ఎంచుచుండిరనియు స్పష్టమగుచున్నది. వారి పైఖరి, "నీవు మాకక్కర్లేదు" అను భావమును కలిగియుండినదని అర్థమగుచున్నది. అందుకు పౌలు మానవ శరీరాన్ని తీసికొని యింకా రెండు నిదర్శనాత్మక ఉదాహరణములను ఉపయోగించుచు ప్రతిస్పందించాడు.

మొదటిగా, శరీరములోని "బలహీనమైన" లేక "ఘనతలేనివైన" అవయవములే అతిగా అక్కరకు వచ్చునవనియు మరింత ఘనముగా ఎంచబడుననియు ఆయన చెప్పాడు

(12:22–25). ఆ తరువాత, శరీరములోని అవయములు ఒక దాని కొరకు మరొకటి "అనుభూతి చెందు నంతట" అన్యోన్య సంబంధము కలిగియున్నవని చెప్పుచున్నాడు. ఒక అవయవము శ్రమపడునప్పుడు మిగిలినవన్నియు దానితో కూడ శ్రమపడును; ఒక అవయవము ఘనత నొందునప్పుడు, మిగిలినవన్నియు దానితో కూడ సంతోషించును" (12:26). గనుక మనము మానవ శరీరము గూర్చి అలోచించుదము: "ఎవరైనా ఒకరి కాలిచీలమండ బెణికినప్పుడు, ఆ నొప్పికి వాని శరీరమంతా బాధపడుతుంది. శరీరములోని ప్రతి ఒక్క అవయవము ఆ క్షణమునుబట్టి శరీరముతో సహకరించుటకు తగినవిధంగా సర్దుబాటు చేసుకుంటుంది; ప్రతి అవయవము గాయమైన భాగము గూర్చిను సహానుభూతి చెందుతుంది."

క్రీస్తు శరీరములోని ఒక అవయవముగా, మనకున్న వరములనుబట్టి మనము సంతోషించుచు అవి ఆ శరీరమునకు క్షేమాభివృద్ధి కలుగజేయునట్లు వాటిని దేవుని సేవలో ఉపయోగించవలెను. ఇతరులకున్న వరములనుబట్టి కూడ – అవి మనకున్న వరముల కంటె ఉత్తమమైనవనిగాని లేదా అల్పమైనవనిగాని ఎంచిననూ – మనము సంతోషించుచు క్రీస్తు నందు మన తోటి సోదరసోదరీమణులు కలిగియున్న సామర్థ్యములోనైనను వారు వాటిని సంఘ శ్రేయస్సు కొరకు సద్వినియోగము చేయవలెనని వారిని ప్రోత్సాహించవలెను.

## వారి వరములు వారిని ఐక్యపర్చుటకే ఉద్దేశింపబడినవి కానీ వారిని విభజించుటకు కాదు

పౌలు పై అంశము గూర్చి యింకా వివరించుటకు 12:25, 26 వచనములలో మానవ శరీరమును ఉదాహరణముగా మరొకసారి ఉపయోగించుచున్నాడు. శరీర సమైక్యత, దాని వైవిధ్యమైన వరములతో, ఈ వచనములలో ఒక ప్రధానాంశమై యున్నది:

> ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరము యొక్క అవయవములన్నియు అనేకములైయున్నను ఒక్క శరీరమై యున్నవో, … మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి (12:12, 13; 12:20 కూడ చూడుము).

కొరింథీయులు విభజన వైపు మొగ్గుచూపారు. గనుక ఈ సమస్య వారు ఆత్మ వరముల గూర్చి కలిగియుండిన వైఖరులను ప్రభావితముచేసినది; ఏ వరము అత్యంత ప్రాముఖ్యమైనదో యని వారు భిన్నాభిప్రాయములు కలిగియుండిరి మరియు కొన్ని వరములు అవసరమేలేదను తప్పుడు భావములు వారిలో ఉండినవి. మనము కూడ, విభాగింపబడి సంఘములో మనము వహించాల్సిన పాత్రల గూర్చి వెవ్వేరు అభిప్రాయములు కలిగియుండవచ్చును. 'నాకు మాత్రమే లేదా ఫలానా వారికి మాత్రమే అతి గొప్ప వరమున్నదా' అని మనము వాదించవచ్చును. "పాటలు ఎవరు చక్కగా పాడగలరు మరియు నడిపించగలరు" లేక "అత్యంత సార్థకమైన సబ్బాతుబడి అధ్యాపకులేవరు?" వంటి ప్రశ్నలు మనలను విభాగించగలవు. "నాకున్న వరము గుర్తింపబడకనూ ఉపయోగింపబడకనూ ఉన్నట్లయితే, నేను ఈ సంఘములో ఉండి ప్రయోజనమేమీ లేదు గనుక నేను దీనిని వదిలిపెట్టి వెళ్లిపోవడమే మంచిది" అని కొందరనుకొనవచ్చును మరియు అనవచ్చును.

స్పష్టంగా, మనము కొరింథీయుల మాదిరిని అనుసరించకూడదు. ఒక ఉమ్మడి

ఉద్దేశమును నెరవేర్చుకొనునట్లు పనిచేయుటకు శరీరములోని ప్రతి అవయవము సహకరించుచుండగా, తన పనులను తాను చేసికొనుచున్న మానవ శరీరమును మరొకసారి చిత్రీకరించుకొని, ఇదే విధంగా మనము కూడ ఒకరితో నొకరము సహకరించుచు సంఘమునకు సహాయపడుదాము.

**మానవ శరీరంలో అవయవములన్నియును కలిసికట్టుగా పనిచేయును**

పరుగు పందెములో పరుగెత్తుచున్నవారొకరు ఇందుకు ఒక చక్కని నిదర్శనాత్మక ఉదాహరణము. స్పష్టంగా, ఈ పరుగు పందెములో పాల్గొనుటకు అతని కాళ్ళు మరియు చేతులు ముఖ్యమైనవే – కానీ అది అంతటితో అయిపోలేదు! సమతులమును నిర్వహించుటకు అతని బాహువులు వెనుకకు ముందుకు చురుకుగా ఊగుతూ ఉంటాయి, గుండె వేగంగా కొట్టుకొంటుంది, ఊపిరి తిత్తులు కష్టపడి పనిచేస్తుంటాయి. ఇంత మాత్రమేగాక, అతని మెదడు కూడ జోక్యము చేసికొననట్లయితే – అతని కాళ్లు, పాదములు, బాహవులు, గుండె, మరియు ఊపిరితిత్తులు దేని పని అది చక్కగా నిర్వర్తించునట్లు ఆదేశములిచ్చుచుండనట్లయితే – అతడు పరుగెత్తలేడు. వాస్తవమునకు, అతడు పరుగెత్తుట సాధ్యమగునట్లు చేయుటకు అతని శరీరములోని ప్రతి అవయవము జోక్యము చేసికొని పనిచేయుచుండువలెను.

**క్రీస్తు యొక్క ఆత్మీయ శరీరములో సభ్యులు కలిసికట్టుగా పనిచేయుదురు**

పైన పేర్కొన్న విధంగానే, సంఘ సభ్యులందరి సహాయసహకారములు లేకుండా సంఘములో ఏ సత్కార్యమైనను సాధింపజాలదు. సంఘ సంక్షేమాభివృద్ధికొరకు అధిక సంఖ్యలో సభ్యులు వారి సామర్థ్యములను సద్వినియోగము చేసికొనవలసి యున్నది. ఏదైన ఒక ఆదివారం ఉదయాన ఒక యౌవనస్తుడు బాప్తిస్మము పొందినప్పుడు, దేవుడు కోతననుగ్రహించుచున్నాడని మనము కళ్లారా గాంచగలము. ఏదిఏమైనా, మానవ దృష్టికోణ ంలో చూస్తే, ఇతని ఆత్మ ప్రభువు కొరకు సంపాదింపబడునట్లు పడిన ప్రయాసములో ఎవరెవరికి పాలుపంపులున్నాయి?

బహుశ బోధకుడు సువార్త సందేశమును బోధించుచుండినప్పుడు అతని హృదయమును కరిగించి అతడు యేసునొద్దకు వచ్చునట్లు ఆహ్వానము ఇచ్చియుండవచ్చును. క్రీస్తు రక్షణ, మరియు పరలోకమును గూర్చి సంఘమంతా కలిసి పరమానందంతో పాడుటకు పాటలు పాడించు నాయకుడు కూడ ఈ యౌవనుని తీర్మానములో తన వంతు పాత్ర వహించియుండును. అతడు క్రైస్తవుడగునట్లు చేయుటకు అతని స్నేహితులు కొందరు వాని యెదుట నిజ క్రైస్తవ జీవితము జీవించియుందురు. అతడు సంఘము నిర్వహించు బైబిలు అధ్యయన తరగతులయందేమి ఆరాధనా సమయములయందేమి అందరి మైత్రీభావమును మరియు అంగీకారమును అనుభవించాడా? అతడు సువార్తకు విధేయుడగునట్లు సంఘ సభ్యులలో ఎవరైనా ఒకరు అతనికి వ్యక్తిగతంగా నేర్పించి అతనిని ప్రోత్సాహించారా? ఆలయమంతా శుభ్రంగా ఉండి అందంగా అగుపించునట్లు ప్రయాసపడినవారు, యౌవనస్తుల కూడికలను నిర్వహించినవారు, లేక కరపత్రములు అందరికీ అందుబాటులో ఉండునట్లు చూచినవారు సహితము ఈ పిల్లవాని తీర్మానములో భాగుస్థులై యుండుట సాధ్యమే. ఒకరు దేవుని బిడ్డయైనప్పుడు, అనేక మంది క్రైస్తవులు వారి వారి తలాంతులను క్రీస్తు పరిచర్యలో

ఉపయోగించియుందురు.

## ప్రేమ ప్రాముఖ్యమైనదై యుండినట్లు వారి ఆత్మ వరములు ప్రాముఖ్యమైనవై యుండలేదు

12వ అధ్యాయం ముగింపులో, "ఇదియుగాక సర్వోత్తమమైన మార్గమును మీకు చూపుచున్నాను" అని వ్రాయబడియుండుట మనము గమనించుదుము (12:13బి). "సర్వోత్తమమైన మార్గము" పౌలు 13వ అధ్యాయంలో వర్ణించిన ప్రేమ మార్గమై యున్నది.

### ప్రేమ దీర్ఘ కాలము నిలుచును గనుక అది సర్వోత్తమమైనది

ప్రేమ మార్గమే ఎందుకు సర్వోత్తమమైనది? ఎందుకనగా పౌలు వివరించుచుండిన ఆత్మ వరములు పాక్షికమైనవి మరియు అసంపూర్ణమైనవైయుండి గతించిపోవునవై యుండినవి (13:8–10). అవి సంఘము యొక్క బాల్యాము వలె ఉండినవి; సంఘము పరిపూర్ణమైనదైనప్పుడు లేక సంపూర్ణంగా ఎదిగినప్పుడు, దానికి వాటి అవసరమేమాత్రమును ఉండదు (13:10, 11). అట్లయితే సంఘము ఎప్పుడు పరిపూర్ణమైనదైనది? దేవుని చిత్తము బయలుపర్చబడుట పూర్తియైనప్పుడు – అనగా, క్రొత్త నిబంధన పూర్తియైనప్పుడు సంఘము పరిపూర్ణమైనదైనది. మొదటి శతాబ్దములో సంఘానికి పరిశుద్ధాత్మ యొక్క అద్భుతకరమైన వరములు అవసరమైనవై యుండినవి; కానీ సంఘము పరిపూర్ణమైనదైనప్పుడు, లేక సంపూర్ణమైనదైనప్పుడు, అద్భుతములు జరుగుట ఆగిపోయింది. ప్రేమ, ఈ ఆత్మ వరములకు పరస్పరము తారతమ్యముగా, యుగాంతము వరకును కొనసాగుచుండును (13:13).

### అది కలిగియుండు అంశములను బట్టి ప్రేమ సర్వోత్తమమైనది

ప్రేమ మరొక హేతువునుబట్టి ఒక సర్వోత్తమైన మార్గమై యున్నది. కొరింథీయులు కలిగియుండిన ఆత్మ వరములు వారిని విభజించినవి; ప్రేమ, ఇందుకు తారతమ్యముగా, వారిని ఐక్యపర్చినది. కొరింథు పట్టణములోని శిష్యులు నాల్గవ వచనము మొదలుకొని ఎనిమిదవ వచనము వరకు వ్రాయబడి యున్నట్లు ప్రేమించుటకు నేర్చుకొనవలసి యుండినది. వారు …

> ఒకరి నొకరు సహించుకొంటు ఒకరి యెడల ఒకరు దయగలిగి యుండవలెను
> మరొకరు కలిగియున్న వరములనుబట్టి వారి యెడల అసూయపడుట మానవలెను
> వారి స్వంత వరములనుబట్టి పొగరుగా ఉండకూడదు
> ఒకరి యెడల నొకరు మర్యాదగా నడుచుకొనవలెను
> నిస్వార్థపరులై యుండవలెను
> ఒకరి యెడల ఒకరు చికాకుపడకూడదు
> ఒకరి నొకరి సహించుచు సహోదరులందరి చేత మేలైనది చేయబడినప్పుడు
> సంతోషించవలెను,

పైన పేర్కొనబడిన రీతులలో వారు ఒకరి నొకరు ప్రేమించుకొన్నట్లయితే, ఆత్మ వరముల విషయములో వారు ఎదుర్కొనుచుండిన సమస్యలు హరించుకుపోవును.

ప్రేమ లేనప్పుడు ఎన్ని చేసినా ఎంత చేసినా అంతా నిండు సున్నయే అని చెప్పుచూ

పౌలు ప్రేమ యొక్క ప్రాశస్త్యము గూర్చి నొక్కివక్కాణించాడు. ప్రేమ లేని చోట భాషల్లో మాట్లాడుట నిరర్ధకమే. ప్రేమ లేకుండా ప్రవచన వరముగాని తెలివితేటలు గల వరముగాని మరియు విశ్వాస వరము గాని కలిగియుండుట నిరుపయోగమైనవే, ప్రేమ లేని ఉపకారబుద్ధి సహితము అర్ధరహితమైనదే (13:1–3).

పౌలు మాట్లాడుచుండిన ఈ ప్రేమ ఏమైయున్నది? అది *అగాపే* – మరొకరికి ఉత్తమోత్తమమైనది కలుగవలెనని కోరుచు తాను ప్రేమించువారికి ఉత్తమోత్తమమైనదానినే చేయవలెనని ఆశించుచుండు ప్రేమ. ప్రాథమికంగా, ఇతరులతో సరైన విధానంలో వ్యవహరించుట ప్రేమయై యున్నది. తలాంతులుగలవారు, మతనిష్ఠగలవారు, పరోపకారబుద్ధిగలవారు ఎవరైనా గాని ప్రేమపూర్వకంగా ప్రవర్తించనివారైతే – ఉదాహరణకు వారు ఇతరులకు సహాయము చేయు సందర్భాల్లో సహనము మరియు దయ కలిగి మరియు నిస్వార్థపరుడై యుండకపోయినట్లయితే – వారు నిరర్ధకమైనవారే.

**మనము ఇతరులతో ప్రేమపూర్వకంగా వ్యవహరిస్తే తప్ప, మన "వరములు" లేక తలాంతులు అర్ధరహితమైనవే**

మనలో అద్భుతకరమైన ఆత్మ వరములు లేనివారికి గల సందేశమేమిటి? కొరింథీయులు నేర్చుకొనవలెనని ఉద్దేశింపబడిన పాఠమే మనము కూడ నేర్చుకొనవలసి యున్నది. ఒకరికి ఎన్ని తలాంతులున్నా – వాగ్ధాటిగా మాట్లాడగలుగుట, మధురమైన కంఠంతో పాటలు పాడుట, లేక ధారాళంగా ఇచ్చుట మొదలైనవి – అతనిలో ప్రేమలేనట్లయితే, అతని సామర్థ్యములు దేవుని మహిమపరుచలేదు లేదా సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేయుట లేదు. అతడు దయ, సహనముగలవాడు కానట్లయితే, ఇతరులతో వ్యవహరించు విషయములో నిస్వార్థపరుడుకానట్లయితే, అతని సమర్థవంతమైన వరములన్నియును నిరర్ధకమైనవే. ఈనాడు, తలాంతులను కలిగియుండి వాటిని సద్వినియోగము చేసికొనుట మనకు వలె మన పొరుగువారిని ప్రేమించునంతగా ప్రాముఖ్యమైన అంశము కాదు!

**ముగింపు**

ఈ వాక్యభాగము పౌలు కేవలము కొరింథీయులకు మాత్రమే ఇచ్చుచున్న అదేశము కాదు. అది మన కొరకు కూడ – సామూహికముగా సంఘమునకును వ్యక్తిగతముగా ప్రతి క్రైస్తవ విశ్వాసికిని – ఒక దివ్యమైన సందేశమును కలిగియున్నది.

సంఘ నాయకులు సంఘ సభ్యుల సామర్థ్యములను కనుగొని ప్రతి సభ్యుడు తన సామర్థ్యము కొలది సంఘ సేవ చేయవలెననునది, సంఘానికి ఉద్దేశింపబడిన సందేశమై యున్నది. సంఘ సభ్యుల "సార్వజనిక శ్రేయస్సు" కొరకు సంఘములో తమ తలాంతులను సద్వినియోగం చేసికొను పనుల్లో నిమగ్నమైయున్న క్రైస్తవులు సంతోషంగాను సంతృప్తిచెందినవారుగాను ఉండుటకు గల అవకాశములు మెండు. చురుకుగా ఉంటూ, పనులు చేయుచుండు సభ్యులు అసంతృప్తిని వెల్లడిచేయువారై యుండరు. సంఘ కార్యక్రమాల్లో సభ్యులను కలుపుకొను సమాజములు ఎదుర్కొను సమస్యలు తక్కువ సంఖ్యలో ఉండును మరియు సభ్యుల సంఖ్య పెరుగుటకు అవకాశములున్నవి.

క్రైస్తవునికి, వ్యక్తిగత సందేశమేమనగా మనలో ప్రతి ఒక్కరిలోను ఒక వరము లేక

తలాంతు ఉన్నది. గనుక ప్రతి ఒక్కరు వారి వారి తలాంతులేమిటో కనుగొని వాటిని దేవుని మహిమార్థమై సద్వినియోగము చేసికొనుచు సంఘాభివృద్ధికి తోడ్పడవలెను.

---

సూచనలు

[1]"... గూర్చి" అని పౌలు వ్రాయుచున్న మాటలు కొరింథీయులు ఆయనకు అదివరకే వ్రాసిన ప్రశ్నలలో ఈ అంశము ఒకటై యుండెనని తెలియజేప్పుచున్నది (1 కొరింథీయులుకు 7:1 చూడుము). బహుశ వరములన్నిటిలోను ఏ వరము ఉత్తమోత్తమమైనదని జరుగుచుండిన తర్జనభర్జనను పరిష్కరించవలెనని వారు ఆయనను కోరియుండవచ్చును. "వరములు" అను మాటకు (*charis-mate*) అనునది గ్రీకు పదమై యున్నది. ఇది "కృప" (*charis*) అను పదముతో దగ్గరి సంబంధము కలిగియున్నది. కరిస్మేట అను గ్రీకు పదము నుండి "*charismate*" అను ఆంగ్ల పదము ఉద్భవించినది. [2]NRSV మరియు ఇతరమైన కొన్ని అనువాదములలో, "ఒక్క ఆత్మయందే మనమందరమును బాప్తిస్మము పొందితిమి" అని వ్రాయబడియున్నది. అయితే అర్థములో భేదమేమీ లేదు లేదా ఉన్నా కూడ అది కొంచెమే. [3]ఈ వాక్యభాగము శరీరము యొక్క సమైక్యత గూర్చి బోధించుటతో పాటు ఒక్కటే శరీరము, లేదా సంఘము ఉన్నదనియు (ఎఫెస్సీయులకు 1:22, 23; కొలొస్సీయులకు 1:18); బాప్తిస్మము మనలను ఆ ఒక్క శరీరములో లేదా సంఘములో ఉంచుననియు; బాప్తిస్మములో పరిశుద్ధాత్మ కలుగజేసికొనుచున్నాడనియు (యోహాను 3:5; తీతు 3:5 పోల్చి చూడుము) చూపించుచున్నది. కొందరు విశ్వసించుచున్నదానికి పరస్పరము విరుద్ధముగా, ఇక్కడ పౌలు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును సూచించుటలేదు, కానీ ప్రజలను క్రీస్తునందుంచు "ఒక్క బాప్తిస్మము"ను సూచించుచుండెను (ఎఫెస్సీయులకు 4:5). (Jimmy Allen, *Survey of First Corinthians* [Searcy, Ark.: By the Author, 1975], 154-55.)

---

## 1 కొరింథీయులకు 12వ అధ్యాయంలో గల ఆత్మ వరములు

*వాక్యభాగము: 1 కొరింథీయులకు 12:8-10, 28 చూడుము.*

1 కొరింథీయులకు 12:8-10 మరియు 12:28లో గల ఆత్మ వరములకు సంబంధించిన రెండు జాబితాలు విస్తృతమైనవై యుండుటకు ఉద్దేశింపబడినవి కావు. వరముల గూర్చిన ఇతర జాబితాలు ఎఫెస్సీయులకు 4:11లోను రోమీయులకు 12:6-8లోను కనబడును (1 పేతురు 4:10, 11 మరియు మార్కు 16;17, 18 కూడ చూడుము). మొదటి జాబితాలో, అన్యభాషలకు సంబంధించిన వరములు చివరలో ఉండుట తప్ప, వరముల వరుస క్రమము అంత్యంత విలువైనదని కొరింథీయులు భావించినట్లగుపించుచున్నది. రెండవ జాబితాలో, ఈ వరుస క్రమమునకు పౌలు కొంత ప్రాముఖ్యత నిచ్చాడు; కానీ, మరలా, అన్యభాషల్లో మాట లాడు వరములు చివరలో పేర్కొనబడుట అత్యంత ప్రాముఖ్యమైన వాస్తవమైయున్నది.[1]

ఈ వరములో ఏమేమి కలిసియుండినవి? నానావిధమైన వరములకు సంబంధించిన సామర్థ్యములు అతి వ్యాప్తి చెందియున్నట్లు అగుపించుచున్నది (ఉదాహరణకు ప్రవచన వరము కలిగియుండినవాడు మర్మములను తెలియజేయు తెలివిని కూడ కలిగియుండవచ్చును). అట్లయినప్పటికిని, ఒక్కొక్క వరము ఏమైయుండినదో దాని గూర్చిన సలహాలు కొన్ని సహాయకరముగా ఉండగలవు.

1 కొరింథీయులకు 12:8-10లో తొమ్మిది వరములు తెలుపబడియున్నవి:

1. *బుద్ధి వాక్యము* ("బుద్ధి మాటలు"; NRSV) - "క్రీస్తు సువార్తలో గల దేవుని జ్ఞాన సందేశమును వ్యక్తము చేయగల సామర్థ్యము."[2]
2. *జ్ఞాన వాక్యము* ("జ్ఞాన సందేశము"; NIV) - క్రైస్తవునికి అద్భుతముగా అందించబడిన సమాచారము, దానిని అతడు ఇతరులతో పంచుకొనవలెను

(1 కొరింథీయులకు 14:6 చూడుము).[3]

3. *విశ్వాసము* – అద్భుతమైన విశ్వాసము, సహజాతీతమైన కార్యములను చేయుటకు సమర్థతను కలుగజేసిన విశ్వాసము (మత్తయి 17:20–21; 1 కొరింథీయులకు 13:2).
4. *స్వస్థపరచు వరములు*[4] – నానావిధములైన రోగములను స్వస్థపర్చుట.
5. *అద్భుతకార్యములను చేయు శక్తి*[5] ("అద్భుతకరమైన శక్తులు"; NIV) – యేసు చేసినట్లు, స్వస్థపర్చుటతో పాటు ఇతర రకములైన అద్భుతములు చేయుటకు గల శక్తి (మార్కు 16:15, 18 చూడుము).[6]
6. *ప్రవచన వరము* – దేవుని నోటి బూరయై, ప్రేరేపింపబడిన విధంగా, ఇతరులకు భవిష్యత్తు గూర్చి చెప్పుట లేక దేవుని సందేశమును అందించుట.
7. *ఆత్మల వివేచన* – ("ఆత్మలను విచక్షణాపూర్వకంగా వివేచించుట"; NIV) – దేవుని పక్షముగా మాటలాడుచున్నానని చెప్పువాడు సత్యము చెప్పుచున్నాడో అబద్ధము చెప్పుచున్నాడో వివేచింపగల సామర్థ్యము.
8. *నానావిధ భాషలు* – అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయంలో, అతడు మాటలాడు భాష అతనికి తెలియకపోయినను, ఒకడు తాను అధ్యయనముతో అభ్యసించని ఒక భాషలో మాటలాడగలుగుట.
9. *భాషల అర్థము చెప్పుట* – మరొకరి చేత మాటలాడబడు భాషల అర్థమును చెప్పగల అద్భుతకరమైన సామర్థ్యము; అనగా, భాషల అర్థము చెప్పువానికి అవతలి వ్యక్తి మాటలాడు భాష సుపరిచితము కాదని అర్థమిచ్చుచున్నది.

దీనికి అదనంగా, 12:28లో ఎనిమిది ఆత్మ వరములు, లేక నిర్వహింపబడు విధుల జాబితా ఇవ్వబడి యున్నది:

1. *అపొస్తలులు* – బహుశ అనేక వరములు కలిగియుండి ఆదిమ సంఘములో ప్రత్యేక పాత్రలు వహించిన ఆది అపొస్తలులు పన్నెండుమంది మరియు పౌలు అయియుండవచ్చును.
2. *ప్రవక్తలు* – దేవుని నోటి బూరగా మాటలాడినవారు; 1 కొరింథీయులకు 14:22 ప్రకారము దేవుని నుండి పొందుకొన్న సందేశమును విశ్వాసులకు అందించుట వారి ప్రత్యేక పాత్రయై యుండినది.
3. *ఉపదేశకులు* – "ఆదేశములను తీసికొనివెళ్లి అందించగలిగిన వరము"[7] ప్రత్యేకముగా సంఘమునకు ఉపదేశించునట్లు ఇవ్వబడిన వరము (ఎఫెస్సీయులుకు 4:11; మరియు యాకోబు 3:1 చూడుము).
4. *అద్భుతములు చేయువారు* – ("శక్తితో కూడిన కార్యములు"; NRSV) – "అద్భుతములు చేయు శక్తి" (12:10; NLT).
5. *స్వస్థపరచు కృపావరములుగలవారు* – ప్రజలను అద్భుతకరమైన విధముగా స్వస్థపరచగల శక్తి.
6. *ఉపదేశకులు చేయువారు* – "అవసరములలో ఉన్నవారికి చేయబడిన సర్వసమన్వయ సహాయ కార్యములు";[8] "పేదలు, అనాథలు, విధవరాండ్రు,

పరదేశులు మొదలైన వారు ప్రమాదంలో ఉన్నప్పుడుగాని కష్టాల్లో ఉన్నప్పుడుగాని సందర్భోచితమైన సహాయమును అందించుట వారి కర్తవ్యమైయుండినవారు."[9] ఈ వరము ఖచ్చితంగా రోమీయులకు 12:–7లో పేర్కొనబడిన వరము వంటిదై యుండినది.

7. *ప్రభుత్వములు చేయువారు* – ("నాయకత్వ రూపములు"; NRSV) "నడిపించువానికి" అవసరమై యుండిన సామర్థ్యము ("పాలించు"; రోమీయులకు 12:8; WEB). ఒక్కొక్క/వెవ్వేరు సంఘ సమాజములను నడిపించిన పెద్దలు ఈ వరమును కలిగియుండిరనుటలో ఎటువంటి సందేహమైనను లేదు.
8. *నానా భాషలు మాటలాడువారు* – మొదట వినకుండానే లేక ముందుగా పరిచయము లేకుండానే భాషలు మాటలాడుట లేక భాషలకు అర్థము చెప్పుట.

ఈ జాబితాలలో పౌలు నొక్కిచెప్పిన విషయాలేమనగా (1) వరముల మూలాధారము అనగా అసలు అవి ఎక్కడనుండి పొందినవి, అన్నీ దేవునినుండి పొందినవే. (2) వరములలో గల విస్తృతమైన వైవిధ్యము; మరియు (3) కొన్ని వరములకుండిన పరస్పర ప్రాముఖ్యత – లేక కనీసము భాషలలో మాట్లాడుటకు పరస్పరము లేకుండిన ప్రాముఖ్యత.

---

సూచనలు

[1]Leon Morris, *The Frist Epistle of Paul to the Corinthians,* The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 178. [2]W. Harold Mare, "1 Corinthians," in Frank E. Gaebelein, ed., *The Expositor's Bible Commentary,* vol. 10, Romans–Galatians (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1976), 262. [3]Richard E, Oster, Jr., *1 Corinthians,* The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 1995), 296. [4]"స్వస్థతలు" అను పదము ఆదిమ వ్రాత ప్రతులలో బహు వచనములో నున్నందునుబట్టి, "నానావిధ వ్యాదులు మరియు రోగముల చేత పీడింపబడుచుండినవారికి "స్వస్థతలు జరుగుచుండినవి" అని పౌలు భావించియుండవచ్చును (Morris, 171). [5]"అద్భుతములు" అను పదమునకు (*dunameoēn*), (dunamis, "శక్తి"కి సంబంధించిన అయియున్నది; రోమీయులకు 1:16 చూడుము). [6]Morris, 171-72. [7]R.C.H. Lenski, *The Interpretation of St. Paul's First and Second Epistles to the Corinthians* (N.p.: Lutheran Book Concern, 1937; reprint, Minneapolis: Augsburg Publishing House, 1963), 539. [8]Morris, 179. [9]William Barclay, *The Letters to the Corinthians,* The Daily Study Bible, 2nd ed. (Edinburgh: St. Andrews Press 1954; reprint, Philadelphia: Westminister Press, 1956), 129.